క్లుప్తంగా

అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి నిత్యాన్న దాన ట్రస్ట్‌కు గ్రామానికి చెందిన గొల్తి చంద్రశేఖ రాచార్యులు దంపతులు రూ.10,001 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ అభినందించారు. తొలుత వీరికి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యన మండ్ర సుబ్బారావు స్వామివారి శేషవస్త్రం, చిత్ర పటం, ప్రసాదం అందించారు.

పంట కాలువలోకి దూసుకుపోయిన కారు

ఐ.పోలవరం: ముమ్మిడివరం నుంచి కాకినాడ వెళుతున్న కారు అదుపు తప్పి పంట కాలువ లోకి దూసుకుపోయిన ఘటన ఐ.పోలవరం మండలం కొమరగిరిలో మంగళవారం చోటుచే సుకుంది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు సుర క్షితంగా బయటపడ్డారు. వారిని స్థానికులు కాకి నాడ ట్రస్టు ఆస్పత్రికి తరలించారు.

పోస్ట్‌మాస్టర్‌కు సత్కారం



బాలరాజును సత్కరిస్తున్న గ్రామ ప్రజలు

అమలాపురం రూరల్: మండలంలోని సాకుర్రు గ్రామంలో బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌గా పనిచేసిన జి.బాలరాజు పదవీవిరమణ సందర్భంగా సర్పంచ్ గుత్తుల చిరంజీవి ఆధ్వర్యంలో ప్రజలు మంగళవారం ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్ బురుసు శ్రీనివాసరావు, చిట్టూరి నాగేశ్వ రరావు, బొక్కా నరసింహమూర్తి, బొక్కా రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి సత్యం

అమలాపురం రూరల్: మండలంలోని పేరూరు పంచాయతీ కొంకాపల్లి ముత్యాలమ్మ ఆలయం వద్ద పేరూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళ వారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి సత్యం రోగులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పం పిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కామే శ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈ పంట నమోదు ప్రక్రియ తనిఖీ



సమనసలో ఈ పంట నమోదును తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు

అమలాపురం రూరల్: మండలంలోని సమ నస, తాండవపల్లి గ్రామాల్లో ఈ పంట నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయా ధికారి బోసుబాబు మంగళవారం తనిఖీ చేశారు. సమనస, తాండవపల్లి రైతు సేవా కేంద్రాలను సందర్శించి పంట డేటా రిపో ర్టులు పరిశీలించారు. సమనస ఎస్‌బీఐను సందర్శించి అర్హులైన కౌలు రైతులకు సీసీ ఆర్ కార్డుల ద్వారా రుణాలు ఇప్పించాలని మేనేజర్‌ను కోరారు. కార్యక్రమంలో అమలా పురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏంఏ షంషి, మండల వ్యవసాయాధికారి కడలి ధర్మప్రసాద్, డి.ప్రేమ్‌కుమార్, ఎం.శ్రీ నివాసరావు, వీఏఏలు సురేంద్ర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాణేల సేకరణ పుస్తకానికి ఒడిశా సీఎం ప్రశంస

అమలాపురం టౌన్: నాణేల సేకరణకర్తలు పుత్సా కృష్ణ కామేశ్వర్, ఉపాధ్యాయుడు పర్వతిన వెంకటనారాయణలు సంయుక్తం గా రచించిన నాణేల సేకరణ పుస్తకాన్ని ఒడిశా సీఎం డాక్టర్ గిరిధర్ గమాంగ్ ప్రశం సించారు. ఈ మేరకు ఆయన ప్రశంసా పత్రాన్ని పంపించారు. నాణేల సేకరణ అల వాటు ముఖ్యంగా యువతలో మానసిక సమస్యలు పారదోలటానికి ఎంతగానో ఉప యోగపడుతుందని ప్రశంసా ప్రతంలో పేర్కొన్నారు. ఈ పుస్తకం ఈ నెలలో విడు దల అవుతున్నట్లు రచయితలు కృష్ణ కామేశ్వర్, వెంకటనారాయణ తెలిపారు.

అణుదాడులతో మానవాళి మనుగడపై ప్రభావం

యానాం: ప్రపంచంలో వివిధ దేశాలు పర స్పరం అణుదాడులు చేసుకుంటే మానవాళి మనుగడపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం జనవిజ్ఞానవేదిక యానాం కమిటీ ఆధ్వర్యంలో హిరోషిమా, నాగసాకి రోజులు–ప్రపంచశాంతి వారోత్సవాలను స్థానిక కమలా నెహ్రూ ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో నిర్వహిం చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.సుబ్బారావు, మాజీ సైనికుడు ఎన్‌వీ రమణ పాల్గొన్నారు.

తాగునీటికి కటకట

- పట్టణంలోని 19, 20, 21 వార్డుల ప్రజలకు తప్పని తిప్పలు
- ఇతర కాలనీలకు వెళ్లి నీళ్లు పట్టుకుంటున్న స్థానికులు
- పది రోజులకోసారి ట్యాంకర్లు పంపిస్తున్నారంటూ ఆవేదన



అమలాపురం పట్టణంలోని 19వ వార్డులో ట్యాంకర్ ద్వారా నీరు పట్టుకుంటున్న ప్రజలు

అమలాపురం టౌన్: జిల్లా కేంద్రం అమలాపురం మున్సిపాలిటీలోని 19, 20, 21 వార్డుల్లో నివసి స్తున్న దాదాపు ఆరు వేల మంది ప్రజలు నిత్యం తాగునీటి కోసం అల్లాడుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు ఆయా వార్డులకు గతంలో పైపులైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేసేవారు. ప్రెజర్ సరి పోక పైపులైన్ల ద్వారా నీరు రాకపోవడంతో గత కొం తకాలంగా ట్యాంకర్ల ద్వారానే తాగునీటిని పంపిస్తు న్నారు. అయితే మున్సిపాలిటీ ద్వారా పది రోజుల కోసారే ట్యాంకర్ వస్తుండడంతో పక్క కాలనీలకు వెళ్లి అక్కడి పబ్లిక్ కుళాయిల వద్ద టిన్నుల్లో నీళ్లు పట్టుకుని తెచ్చుకుంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 19వ వార్డు కురసాల వారి వీధి ప్రజలు తమ వార్డుకు ట్యాంకర్ వచ్చి పది రోజులైం దని చెబుతున్నారు. మున్సిపాలిటీ ట్యాంకర్ వచ్చిన ప్పుడు అందరూ మూడు నాలుగు రోజులకు సరప డేలా నీటిని పట్టుకుని భద్రపరచుకుంటున్నారు.

అలంకారప్రాయంగా కుళాయిలు

పట్టణంలోని 19, 20, 21 వార్డుల్లో కుళాయిలు ఉన్నా అవి అలంకారప్రాయంగా మిగిలాయి. వాటి ద్వారా తాగునీరు అరకొరగానే వస్తుంది. ఈ మూడు వార్డుల కౌన్సిలర్లు కూడా పలు కౌన్సిల్ సమావేశాల్లో తాగునీటి ఇక్కట్ల గురించి ప్రస్తావి స్తున్నా ఫలితం కనిపించడం లేదు. ఆయా కాల నీల్లో కొందరు కుళాయిలకు విద్యుత్ మోటార్లు బిగించి తాగునీటి చౌర్యం చేస్తుండడం వల్లే అక్కడ సమస్య ఏర్పడిందని మున్సిపాలిటీ అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నాలుగేళ్ల కిందటే రూ.20 కోట్లతో తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే స్థానిక గాంధీనగర్‌లో భారీ ట్యాంక్ నిర్మాణం దాదాపుగా పూర్తయింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా ఏవీఆర్ నగర్‌లో కూడా భారీ ట్యాంకు నిర్మించాల్సి ఉంది. అది పూర్తయితే ఈ మూడు వార్డుల ప్రజల తాగునీటి కష్టాలకు తెర పడుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో వార్డుల్లో తాగునీటి ఇబ్బందులు తగ్గాలంటే కనీసం వారా నికి రెండు సార్లైనా ట్యాంకర్ పంపాలని 19వ వార్డు వైఎస్సార్ సీపీ కన్వీనర్ చిక్కాల రవి డిమాం డ్ చేస్తున్నారు.

> **ట్యాంకర్ల ద్వారా తాగునీరు పంపిస్తున్నాం**
>
> పట్టణంలోని 19, 20, 21 వార్డుల్లో తాగునీటి సమ స్యల దృష్ట్యా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. ట్యాంకర్లను రెగ్యులర్‌గా పంపించేం దుకు చర్యలు చేపడుతున్నాం. ఆయా వార్డుల్లో కొందరు తాగునీటి కుళాయిలకు విద్యుత్ మోటార్లు బిగించి చౌర్యానికి పాల్పడడం వల్ల సమస్య మరింత పెరిగింది.
>
> – సూర్యభాస్కరరావు, ఏఈ, అమలాపురం మున్సిపాలిటీ

అమ్మవారి వార్షికోత్సవానికి సన్నాహక సమావేశం



వార్షికోత్సవ ఏర్పాట్లపై చర్చిస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

అమలాపురం టౌన్: స్థానిక శ్రీదేవి మార్కెట్‌లో వేంచేసి ఉన్న శ్రీదేవి అమ్మవారి ఆలయ 45వ వార్షి కోత్సవాలను వచ్చే అక్టోబర్ 3వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు శ్రీదేవి ఉత్సవ కమిటీ చైర్మన్ గంగాబత్తుల రాంబాబు తెలిపారు. స్థానిక శ్రీదేవి అమ్మవారి కల్యాణ మండపంలో రాంబాబు అధ్యక్షతన వార్షికోత్సవ నిర్వహణపై సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహిం చారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు వార్షికోత్స వాల్లో రోజువారీగా జరిగే హోమాలు, అలంకర ణలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలపై చర్చించారు.

వరద పోయింది.. బురద మిగిలింది

- కానరాని బురద తొలగింపు చర్యలు
- తీవ్ర దుర్గంధంతో ప్రజల అవస్థలు



మురమళ్ల పుష్కర ఘాట్‌లో పేరుకుపోయిన బురద

ముమ్మిడివరం: గోదావరి వరద కారణంగా లంక గ్రామాలన్నీ ముంపుబారిన పడ్డాయి. ప్రధానంగా లంకాఫ్ ఠానేల్లంక, గురజాపులంక, కూనాలంక, సలాదివారిపాలెం, చింతవానిరేవు, చింతపల్లిలం క, కమిని, కొత్తలంక, శేరుల్లంకతో పాటు పలు గ్రామాలు వరద ముంపునకు గురై బురద మయంగా తయారయ్యాయి. మురమళ్ల పుష్కర ఘాట్, ఎదుర్లంక, గేదెల్లంక, కుండలేశ్వరం పుష్కర ఘాట్‌లు బురదలో కూరుకుపోయి కాలు పెట్టే పరిస్థితి లేదు. దీంతో ఆయా ఘాట్‌లలో స్నానాలు ఆచరించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొద్దిరోజులుగా వరద తగ్గు ముఖం పట్టినా గ్రామాల్లో ఎక్కడికక్కడ బురద నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. నివాస ప్రాంతాల్లోనే కాదు రోడ్లపై సైతం బురదను తొలగించడానికి అధికారులు ఎటువం టి చర్యలు చేపట్టలేదు. ఆఖరికి ప్రజలే రోడ్డుపై బురదను తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుం డా చేసుకుంటున్నారు.

కోతకు గురైన పంట భూములు

గౌతమి, వృద్ధ గౌతమి నదీపాయల మధ్య ఉన్న లంక గ్రామాలు గోదావరి ఆటుపోట్లకు అల్లాడి పోయాయి. వరద లంక గ్రామాలకు తీవ్ర నష్టా లను మిగిల్చింది. గోదావరి వరద ప్రవాహ వేగా నికి విలువైన పంట భూములు నదీ కోతకు గుర య్యాయి. వరద నీటిలో మునిగి వేలాది ఎకరాల్లో పంట దెబ్బతింది. పచ్చని పంట పొలాలతో కళకళ లాడే వ్యవసాయ భూములు సైతం బురదమయం గా తయారయ్యాయి. సలాదివారి పాలెం, శేరుల్లం క గ్రామాల్లో సుమారు 40 ఎకరాల మేర వ్యవ సాయ భూములు కోతకు గురై గోదావరిలో కలి సిపోయాయని అధికారులు ప్రాథమికంగా అం చనా వేస్తున్నారు. వరద తగ్గుముఖం పట్టేకొద్దీ నదీ కోత ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

వరదతో పశుగ్రాసానికి ముప్పు

గోదావరికి వరదలు ముంచెత్తడంతో తీరం వెంబడి ఉన్న వేలాది పశువులకు పశు గ్రాసం కొరత ఏర్పడింది. గత 10 రోజులుగా వరద తాకిడికి పశు వులను ఏటిగట్లపై, ఇంటి అరుగులపై కట్టి ఉంచ డంతో అవి ఆకలితో అలమటిస్తున్నాయి. బాధితు లను ఆదుకోవడంలో వైఫల్యం చెందిన ప్రభుత్వం ఇక మూగజీవాలను ఏం పట్టించుకుంటుందని పలువురు విమర్శిస్తున్నారు. వరదల కారణంగా ప్రస్తుతం నిల్వ ఉంచుకున్న గడ్డిమేట్లు కొన్ని కొట్టుకు పోగా మరికొన్ని నీట మునిగాయి. లంక గ్రామాల్లో పుష్కలంగా లభించే పచ్చగడ్డి నెలరోజు లుగా ముంపులో ఉండి కుళ్లిపోయింది. మరో రెం డు నెలలకు గాని పచ్చగడ్డి అందుబాటులోకి వచ్చే పరిస్థితి లేదు. దీంతో లంక గ్రామాల్లో పశుగ్రాసా నికి తీవ్ర కొరత ఏర్పడింది.



బురదమయంగా తయారైన మురమళ్ల స్నానాల రేవు



గురజాపులంక గ్రామంలో పేరుకుపోయిన బురద

కుళాయిల ద్వారా బురద నీరు



దేవగుప్తంలో కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న బురద నీరు

అల్లవరం: దేవగుప్తం పంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగునీటి కుళాయిల ద్వారా బురద నీరు సరఫరా అవుతుంది. రెండు రోజులకోసారి పంపిణీ చేసే తాగునీరు రంగు మారి వస్తుండడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటిని సరిగా శుద్ధి చేయకపోవడంతో పాటు అండర్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన కుళాయిల నిర్వహణ సరిగా లేని కారణంగానే బురద నీరు వస్తుందని ప్రజలు చెబుతున్నారు. వర్షం కురిసినప్పుడల్లా బురదనీరు పైపుల్లోకి చేరి ఓహెచ్ఆర్ ట్యాంక్ నుంచి విడుదల చేసిన తాగునీటిలో కలిసిపోయి కుళాయిల ద్వారా సరఫరా అవుతుందంటు న్నారు. దేవగుప్తంలోని రామాలయం వీధిలో రెం డు అండర్ గ్రౌండ్ కుళాయిలు ఉన్నాయి. వీటి నుంచి బురదనీరు పైపుల్లోకి వెళ్తుంది. అయినా స్థానిక కార్యదర్శి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పట్టిం చుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

యుద్ధాలను విడనాడి మానవతా వాదాన్ని పెంచాలి



నినాదాల పత్రాలను విడుదల చేస్తున్న డీఐఈవో సోమశేఖరరావు తదితరులు

అమలాపురం టౌన్: దేశాల మధ్య యుద్ధాలను విడనాడి మానవతా వాదాన్ని పెంచాలని జిల్లా ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్(డీఐఈవో) వనుము సోమశేఖరరావు అన్నారు. 1945 ఆగస్టు 6న హిరోషిమా, నాగసాకీపై జరిగిన దాడిని ఖం డిస్తూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మం గళవారం జరిగిన కార్యక్రమంలో డీఐఈవో సోమశేఖరరావు మాట్లాడారు. కళాశాల ప్రిన్సి పాల్ కవల కోటి లింగం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 'యుద్ధాలు వద్దు, స్నేహ సంబం ధాలే ముద్దు' తదితర నినాదాలతో కూడిన పత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కోలా వెంకటే శ్వరరావు, కళాశాల లైబ్రెరీ సైన్స్ లెక్చరర్ యాళ్ల సుబ్బారావు, విశ్రాంత ఉద్యోగులు చంద్రరావు, సాయిరామ్, మంగారామ్, సత్యనారాయణమూ ర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎల్జీ కైలాష్‌నాథన్‌కు స్వాగతం



నూతన ఎల్జీ కైలాష్‌నాథన్‌ను సత్కరించిన సీఎం రంగసామి

యానాం: పుదుచ్చేరి నూతన లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైన మాజీ ఐఏఎస్ అధికారి కైలాష్‌నా థన్ మంగళవారం పుదుచ్చేరికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు సీఎం రంగసామి, హోం మంత్రి నమశ్శివాయం, స్పీకర్ సెల్వం, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తదితరులు దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ఈ నెల 7న ఎల్జీగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

వెంకన్న ఆలయ పనుల పరిశీలన



వెంకన్న ఆలయ పనులను పరిశీలిస్తున్న మల్లాడి కృష్ణారావు

యానాం: స్థానిక భూసమేత వేంకటేశ్వరస్వామి నూతన ఆలయ నిర్మాణ పనులను మంగళవారం పుదుచ్చేరి ప్రభుత్వ న్యూఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృ ష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను చేపడుతున్న టీటీడీ దేవస్థానానికి సం బంధించి నిర్మాణ కాంట్రాక్టర్లతో ఆయన సమావే శాన్ని నిర్వహించారు. త్వరితగతిన ఆలయ నిర్మాణం పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా జక్కంపూడి జయంతి



జక్కంపూడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీహరిరామ్‌గోపాల్

అమలాపురం టౌన్: మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు జయంతిని పురస్కరించుకుని స్థానిక నల్ల వంతెన వద్ద ఆయన విగ్రహానికి జెడ్పీ టీసీ సభ్యుడు పందిరి శ్రీహరిరామ్‌గోపాల్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జక్కంపూడి ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలు చేసిన యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు తోరం గౌతమ్ రాజా, పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మిండగు దటి శిరీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ జిల్లెళ్ల, వింటి రాజా తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలు అమృతంతో సమానం



తల్లులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న మహిళా వాకర్స్ క్లబ్ ప్రతినిధులు



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

అమలాపురం టౌన్: తల్లి పాలు అమృతంతో సమా నమని డాక్టర్ ఆర్.హిమజ అన్నారు. స్థానిక కుళాయి చెరువు వద్ద గల అర్బన్ హెల్త్ సెంటరులో మంగళవారం జరిగిన తల్లి పాల వారోత్సవాల్లో డాక్టర్ హిమజ మాట్లాడారు. పట్టణ మహిళా వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో తల్లి పాల విలువపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా చంటి పిల్లల తల్లులకు వాకర్స్ ప్రతినిధులు పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ టి.సత్యనారాయణరెడ్డి, మహిళా వాకర్స్ క్లబ్ అధ్య క్షురాలు ఎస్ఎస్ పద్మావతి, క్లబ్ కార్యదర్శి వై.అనం తలక్ష్మి, కోశాధికారి కె.విజయలక్ష్మి, పచ్చిగోళ్ల సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలు బిడ్డకు అమృతం

కాట్రేనికోన: తల్లి బిడ్డకు ఇచ్చే ముర్రుపాలు అమృతం వంటివని ఐసీడీఎస్ ప్రాజెక్టు ముమ్మిడి వరం సీడీపీఓ ఐ.విమల అన్నారు. కాట్రేనికోన మండల పరిషత్ సమావేశపు హాలులో తల్లిపాల వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమం తాలు చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ విమల మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుం దన్నారు. అలాగే బిడ్డకు ఆరు నెలల వయసు వరకూ తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సానబోయిన నాగేశ్వరరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తులసి, కాట్రేనికోన పీహెచ్‌సీ వైద్యురాలు నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం సీఐగా మోహన్‌కుమార్



బాధ్యతలు స్వీకరించిన సీఐ మోహన్‌కుమార్

ముమ్మిడివరం: ముమ్మిడివరం సీఐగా ఎం.మోహన్‌కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు సర్కిల్ పరిధిలోని ముగ్గురు ఎస్‌ఐలు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటివరకూ ఇక్కడ పని చేసిన ఎన్.కొండయ్య బదిలీపై పశ్చిమగోదావరి జిల్లా తణుకు టౌన్‌కు బదిలీ అయ్యారు. ఏలూరు నుంచి మోహన్ కుమార్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా సీఐ మోహన్‌కుమార్ మాట్లాడుతూ సర్కిల్ పరి ధిలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు కృషి చేస్తానన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐ అవినాష్



ఎస్‌ఐ అవినాష్

కాట్రేనికోన: కాట్రేనికోన నూతన ఎస్‌ఐగా ఐ.అవి నాష్ మంగళవారం బాధ్య తలు స్వీకరించారు. ఆయ నకు పలువురు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజే శారు. ఇప్పటివరకూ వీఆ ర్‌లో ఉన్న ఎస్‌ఐ అవినాస్ కాట్రేనికోన పోలీస్‌స్టేష న్‌కు బదిలీపై వచ్చారు. ఇంతకాలం ఇక్కడ పనిచే సిన ఎస్‌ఐ నాగేశ్వరరావును వీఆర్‌కు పంపించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



కాట్రేనికోనలో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ దుర్గారావుదొర

కాట్రేనికోన: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలను అప్రమత్తం చేయాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర అన్నారు. కాట్రేనికోన మండల పరిషత్ సమావేశపు హాల్‌లో ఆయన మాతాశిశు సంరక్షణ, తల్లిపాల వారోత్సవాలు, కుష్టువ్యాధి, డయేరియా, విషజ్వ రాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావ రణ పరిస్థితుల్లో ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు గర్భిణులు, బాలింత ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలన్నారు. కార్యక్రమంలో పల్లంకుర్రు, కాట్రేనికోన పీహెచ్‌సీ వైద్యులు గౌతమి, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు

యానాం: నియోజకవర్గ పరిధిలోని సుభద్రానగర్‌కు చెందిన పడాల కృష్ణవేణి అనే మహిళ అదృశ్యంపై కేసు నమోదుచేసినట్లు ఎస్‌ఐ మురుగానందన్ మంగ ళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణవేణి కనిపించడం లేదని ఆమె బంధువు పాలూరి రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు చేశారన్నారు. కృష్ణవేణి తనతో పాటు ఎని మిదేళ్ల కుమారుడు సద్విన్‌ను సైతం తన వెంట తీసుకెళ్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు.

10న వాహనాల వేలం

తాళ్లరేవు: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన వాహనాల వేలం ఈ నెల 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు ఎస్ఈబీ ఎస్‌ఐ టి.చిట్టి బాబు మంగళవారం తెలిపారు. కాకినాడ ఎన్‌ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరంగం దొర ఆధ్వర్యంలో వేలం పాట జరుగుతుందన్నారు.